ఈనాడు
రాజన్న సిరిసిల్ల
సోమవారం 28 ఆగస్టు 2017 | 16 పేజీలు

మహారాష్ట్ర గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లు

నాగారం (కోనరావుపేట), న్యూస్‌టుడే: కోనరావుపేట మండలం నాగారంలో మహారాష్ట్ర గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు సెప్టెంబర్ 2న పర్యటించనుండటంతో హెలిప్యాడ్, సభా స్థలం, భద్రత ఏర్పాట్లను వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు, జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్ ఆదివారం పరిశీలించారు. మొదట గుట్టపై ఉన్న కోదండరామస్వామి ఆలయంలో ఎమ్మెల్యే, కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు. రూ.36 లక్షలతో కోదండరామస్వామి ఆలయ అభివృద్ధి, కల్యాణ మండప నిర్మాణానికి మిగతా 2లో


సభా స్థలం, భద్రతను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్, ఎమ్మెల్యే రమేష్‌బాబు

ఏదీ వాన..!


డెడ్ స్టోరేజీకి చేరుకున్న బొప్పాపూర్ జక్కుల చెరువు

- జిల్లాలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు
- ఎండిపోతున్న పంట పొలాలు


సాగునీరు లేక నెర్రెలు బారిన కమతం



ప్రస్తుత ఖరీఫ్‌లో పంటలు వేసిన అన్నదాతలు ఉత్సాహంగా ఉండాల్సి ఉండగా డోలాయమానంలో పడిపోయారు. ఇప్పుడు పడుతున్న ముసురు వర్షాలు ఏ మాత్రం ఊరటనివ్వడం లేదు.. ఆకాశం మేఘావృతమైన చిరుజల్లులు కురవడం, చెప్పుకోదగిన భారీ వర్షాల జాడ లేకపోవడంతో సందిగ్ధత నెలకొంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో లోటు వర్షపాతం కారణంగా ప్రధాన వరిసాగుపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఎండ వేడిమికి పత్తి, మొక్కజొన్న తదితర పంటలు వడలిపోతున్నాయి. ఇప్పటికే అనేక చోట్ల సాగునీరందక వరి కమతాలు నెర్రెలు బారుతుండడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

ఎల్లారెడ్డిపేట, న్యూస్‌టుడే

మెట్ట ప్రాంతమైన జిల్లాలో బావులు, గొట్టపు బావులపై ఆధారపడి రైతులు వ్యవసాయం చేస్తున్నారు. నీటి వనరులు వెలవెలబోవడం, భూగర్భ జల మట్టాలు వృద్ధి చెందకపోవడం మూలంగా వరినాట్లు వేయడానికి రైతులు వెనకడుగు వేశారు. మొదట్లో పుష్కలంగా నీరందించిన గొట్టపు బావులు కొద్దిరోజులకే వెనక్కి తగ్గాయి.. బావుల్లో నీరు అడుగంటిపోతోంది. దీంతో రైతులు భారీ వర్షాలు ఎప్పుడు కురుస్తాయా అని నింగికేసి ఆశగా తొంగి చూస్తున్నారు. దుక్కులు సిద్ధం చేసుకున్నా అదును దాటడంతో అనేక చోట్ల పోసిన వరినార్లను అలాగే వదిలేశారు. ముమ్ముందు సాగునీరు లభించకపోతే వేసిన వరిపైర్లు మధ్యలో ఎండిపోయే ప్రమాదం పొంచిఉందని రైతులు పేర్కొంటున్నారు. ఈ యేడు జూన్ మొదటి వారంలోనే నైరుతి రుతుపవనాలు మిగతా 2లో

గోదావరిఖనిలో వ్యక్తి దారుణ హత్య




హత్యకు గురైన శ్రీనివాస్ (ఇన్‌సెట్‌లో) పాత చిత్రం

గోదావరిఖనిలో ఆదివారం ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. పట్టణంలో గతంలో జరిగిన పలు హత్య కేసుల్లో ప్రధాన నిందితునిగా ఉన్న ఆరుకోళ్ల శ్రీనివాస్(40) అలియాస్ బుగ్గల్ శీనును ప్రత్యర్థులు కత్తులు, వేట కొడవళ్లతో నరికి చంపారు. ఏడేళ్ల కిందట కానిస్టేబుల్ ఎర్రగోళ్ల రమేశ్ హత్య కేసులో ప్రధాన నిందితునిగా ఉన్న శ్రీనివాస్‌పై మరికొన్ని హత్య కేసులూ ఉన్నాయి. ఓ భూమికి సంబంధించిన వ్యవహారంలో తలదూర్చడం వల్లనే అతడు హత్యకు గురైనట్లు భావిస్తున్నారు.

- వివరాలు 7లో..

వడివడిగా భగీరథ!



- నిధులు : రూ.6170 కోట్లు
- వాటర్‌గ్రిడ్‌లు : 6

	చేపట్టాల్సింది	పూర్తి
పైపులైను	5400 కి.మీ	4000 కి.మీ
సంపులు	41	38
ట్యాంకులు	14	8
రక్షిత నీటి రిజర్వాయర్లు	24	21

- ఉమ్మడి జిల్లాలో 75 శాతం పనులు పూర్తి
- జనవరి 1న నీళ్లిచ్చేందుకు కసరత్తు

సిరిసిల్ల

ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుకూలంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలో మిషన్ భగీరథ పనులు వేగం పుంజుకోనున్నాయి. జనవరి 1 నాటికి మిషన్ భగీరథ ద్వారా చేపట్టే పనులను పూర్తి చేసి గ్రామీణ ప్రాంతాలకు నీరివ్వడానికి కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే 75 శాతం పనులు పూర్తయ్యాయి. గ్రామీణ నీటి పారుదల శాఖ చేపట్టే పనులతో సంబంధం లేకుండా రూ.6,170 కోట్లతో చేపట్టే భగీరథ పనులు మాత్రం వేగవంతం చేయనున్నారు. ఈ పనుల తీరుపై 'న్యూస్‌టుడే' కథనం..




బ్రాహ్మణపల్లిలో పూర్తయిన నీటి ట్యాంకు

"ప్రజలకు సురక్షిత తాగునీరు ఇవ్వడం.. మన రాష్ట్ర గౌరవానికి సంబంధించిన అంశం.. ఈ డిసెంబరులోగా పనులు పూర్తి చేయాలి. 2018 జనవరి 1న కొత్త సంవత్సర కానుకగా గ్రామీణ ప్రజలకు తాగునీరు అందివ్వాలి."

- 24న అధికారుల సమీక్ష సమావేశంలో సీఎం కేసీఆర్




ముర్మూర్‌లో నిర్మాణం పూర్తయిన నీటిశుద్ధి కేంద్రం



కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలో రూ.6,170 కోట్లతో మిషన్ భగీరథ పనులు కొనసాగుతున్నాయి. ఆరు వాటర్‌గ్రిడ్‌ల పరిధిలో 2,247 గ్రామాల్లో పనులు కొనసాగుతున్నాయి. రూ.3,200 కోట్లతో పనులు చేపట్టేందుకు గుత్తేదారులతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకోగా రూ.2100 కోట్లు ఖర్చు చేశారు. డిసెంబర్ నాటికల్లా మిగిలిన నిధులు ఖర్చు చేసి సీఎం కేసీఆర్ ప్రకటించిన లక్ష్యం చేరుకోవాల్సి ఉంది. మరో రూ.2970 కోట్లతో పైపుల కొనుగోలు, విద్యుత్తు సరఫరా పనులు, మోటార్ల కొనుగోలు వంటివి చేపట్టారు.

పైపులైను పనులపై దృష్టి

మిషన్ భగీరథ ద్వారా గ్రిడ్ పరిధిలోని పలు ప్రాంతాల నుంచి గ్రామాలకు పైపుల ద్వారా 5400 కి.మీ పరిధిలో నీరందించాల్సి ఉంది. దీనికి గాను ఇప్పటికే 4700 కి.మీ కోసం అధికారులు పైపులు కొనుగోలు చేసి 4 వేల కి.మీ మేర పైపులు వేయడం పూర్తి చేశారు. మరో 1000 కి.మీ పైగా పూర్తి చేయాల్సి ఉంది. ఈ పనులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించనున్నారు. ఇవి పూర్తయితేనే తాగునీరు సాఫీగా పంపించే మిగతా 2లో